మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com    epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 170 | 18 సోమవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు


# పోక్సో కేసు

## 10 రోజుల కస్టడీకి బండి సాయి భగీరథ్..?



**హైదరాబాద్ :మే 17,నేషనలిస్ట్ వాయిస్**

మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్‌ను ఎట్టకేలకు సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారని తెలిసిందే. 9 రోజుల హైడ్రామాకు తెరదించుతూ నార్సింగిలోని పోలీసు అకాడమీ వద్ద శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో సాయి భగీరథ్‌ను అరెస్టు చేసినట్టు సైబరాబాద్ పోలీసు కమిషనర్ రమేశ్‌రెడ్డి వెల్లడించారు.

మిగతా 2 లో

## బండి సాయి భగీరథ్ సరెండర్ అయిపోయాడు కదా

# ఇంకా ఇష్యూ ఏముంది




**హైదరాబాద్ మే 17, ( నేషనలిస్ట్ వాయిస్ )**

పోక్సో కేసు నిందితుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ లొంగిపోయాడని ఓ వైపు.. పోలీసులు అరెస్ట్ చేశారని మరోవైపు కథనాలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్‌ను నేనే పోలీసులకు అప్పగించాను.

మిగతా 2 లో



02

## 34 నుంచి 38కి పెంచేందుకు

# రాష్ట్రపతి ఆమోదం

## పెరగనున్న సుప్రీం కోర్టు జడ్జిల సంఖ్య





## భారత్‌కు మరో 20 వేల

# టన్నుల ఇంధనం

### సురక్షితంగా కాండ్లా పోర్టుకు ఎల్పీజీ ట్యాంకర్ సైమీ

LPG tanker Symi : ఎల్‌పీజీ లోడ్ తో కూడిన ట్యాంకర్ 'సైమీ (Symi) సురక్షితంగా గుజరాత్ లోని కండ్లా పోర్టుకు చేరుకుంది. మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉన్న ఈ నౌక దాదాపు 20 వేల టన్నుల ఇంధనాన్ని తీసుకొచ్చింది. పశ్చిమాసియా సంక్షోభం మధ్య మే 13వ తేదీన ఈ నౌక హర్మూజ్ జలసంధిని దాటింది.

మిగతా 2 లో



02

# శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

- యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం
- 400కిలోల యురేనియం ఇవ్వాలని డిమాండ్
- స్తంభించిన నిధుల విడుదలకు నిరాకరణ
- ఇరాన్ సైతం ఐదు షరతులు పరహారం ఇవ్వాల్సిందేనని పట్టు

## ప్రధానిని ప్రశ్నించిన

# రాహుల్ గాంధీ

### మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి



**న్యూ ఢిల్లీ మే 17, ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ఈ అంశంపై రాహుల్ మరోసారి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మోదీ మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు. గతంలో కూడా పేపర్ లీకైన తర్వాత కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రాహుల్ ప్రశ్నించారు. "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ జరిగింది. ఒక కమిటీ ఏర్పడింది.

మిగతా 2 లో

## తెలంగాణ హైకోర్టు సీజే కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో తెలంగాణ
- హైకోర్టు సీజే అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ వేడుక
- రిసెప్షన్‌కు హాజరైన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నూతన వధూవరులను
- ఆశీర్వదించిన సీఎం

02



## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్


- పోక్సో కేసులో బండి
- సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ణి 9 రోజులు కేంద్ర మంత్రే
- దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని
- బెదిరించారన్న కేటీఆర్



**మే 17, ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2 లో



02

## 11వ శతాబ్దం నాటి చోళుల రాగి పలకలు ఇండియాకు అప్పగింత

నెదర్లాండ్స్ అంగీకరించిందన్న



02

## అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్.. దేశంలోనే తొలిసారి

- ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
- వేదికగా పరిశోధనలు
- సైబర్ రక్షణ పరిష్కారాలకు
- కేంద్రంగా అమరావతి
- మేకిన్ ఇండియా సాంకేతికతలకు ఈ ప్రాజెక్టుతో ఊతం

### కాంగో, ఉగాండాలో ఎబోలా

# కలకలం

## 88 మంది మృతి.. హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్‌వో



02



## ఆ ఒప్పందం జరిగితేనే భారత్‌తో బంధం కొనసాగుతుంది : బంగ్లాదేశ

**బంగ్లాదేశ్ మే 17, ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

భవిష్యత్తులో భారత్ తో సంబంధాలు కొనసాగడం గంగానది నీటి పంపకాల ఒప్పందంపైనే ఆధారపడి ఉంటుందని బంగ్లాదేశ్ అధికార పార్టీ కొత్త మెలిక పెట్టింది. ఈ మేరకు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త ఒప్పందం కోసం చర్చలు జరపాలని భారత్‌ను డిమాండ్ చేసింది.

మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్.. దేశంలోనే తొలిసారి

దేశంలోనే తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. ఈ సరికొత్త ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు.భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సి-డాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి ఇకపై కేంద్ర బిందువుగా మారుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభమైనప్పటి నుంచి ఏపీలో కీలక అడుగులు పడుతున్నాయి. టెలికమ్యూనికేషన్, ఐటీ, క్వాంటం రంగాల్లో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ కొత్త టెస్ట్ బెడ్ క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీల పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీనివల్ల మేక్ ఇన్ ఇండియా టెక్నాలజీలకు ఊతం లభించడంతో పాటు అమరావతికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. డీప్-టెక్ ఆవిష్కరణలకు ఏపీ రాజధాని కీలక కేంద్రంగా మారబోతోంది. ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, స్టార్టప్‌లు భాగస్వాములు కావడానికి ఇది మంచి అవకాశమని చంద్రబాబు అన్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టు కోసం శ్రమిస్తున్న సంస్థలకు అభినందనలు తెలిపారు. ఇందులో భాగస్వాములైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

మొదటిపేజీ తరువాయి

## శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది.ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది. ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

మొదటిపేజీ తరువాయి

## కాంగో, ఉగాండాలో ఎబోలా కలకలం

ప్రాణాంతక ఎబోలా వైరస్ తో ఆఫ్రికా ఖండంలోని రిపబ్లిక్ ఆఫ్ కాంగో లో 88 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 300 మంది ఈ వైరస్ బారిన పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. దీనివల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా.. కాంగో పొరుగు దేశాల్లో వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇతర దేశాల్లో ఇప్పటికే పలు కేసులు నమోదైనట్లు తెలిపింది. 1976లో కాంగోలో ఎబోలాను తొలిసారిగా గుర్తించినప్పటి నుంచి ఇది 17వ సారి వ్యాప్తి చెందిందని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. ప్రాథమిక నమూనాలలో అధిక పాజిటివిటీ రేటు, వైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటం ఆందోళనకరంగా మారిందని పేర్కొన్నది. ఈ వైరస్‌కు ప్రత్యేకంగా అమోదించిన చికిత్సలు, వ్యాక్సిన్‌లు లేకపోవడంవల్ల దీనిని వెంటనే అరికట్టడం కూడా అసాధ్యమని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. జాతీయ విపత్తు అత్యవసర నిర్వహణ యంత్రాంగాలను క్రియాశీలం చేయాలని ఆదేశించింది.సరిహద్దుల వెంబడి స్క్రీనింగ్ చేపట్టాలని ప్రపంచ దేశాలకు సూచించింది. అదే సమయంలో వైరస్ భయంతో సరిహద్దులను మూసివేయవద్దని, ప్రయాణ, వాణిజ్య ఆంక్షలు విధించవద్దని కోరింది. వైరస్ లక్షణాలు ఉన్నవారు ఇతర దేశాలకు వెళ్లవద్దని పేర్కొన్నది. వ్యాధి నిర్ధరణ అయిన వారిని వెంటనే క్వారంటైన్ చేసి.. వారితో సంబంధం ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని కాంగో ప్రభుత్వానికి సూచనచేసింది.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ హైకోర్టు సీజే కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో పర్యటించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకే సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సాయంత్రం జరిగిన రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

## మంత్రి పదవికి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.. లేదంటే బర్తరఫ్ చేయాలి..!

'పోక్సో' కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను ఎనిమిది రోజులు దాచి పెట్టిన కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని దీ=హా ఖూూ నాయకుడు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పోక్సో కేసులో బండి భగీరథ్ పేరు రావడం, అనంతరం జరిగిన అరెస్టు లొంగుబాటు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని వివిధ రాష్ట్రాలకు చెందిన దీ=హా ఖూూ కార్యకర్తలు, నాయకులు అత్యవసర ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి కీలక డిమాండ్లు చేశారు. దీ=హా ఖూూ ప్రతినిధులు మాట్లాడుతూ.. "ఒక మైనర్ బాలికకు సంబంధించిన అత్యంత సున్నితమైన కేసులో నిందితుడు రోజుల తరబడి పరారీలో ఉండటం, ఆ తర్వాత అతడు స్వయంగా లొంగిపోయాడా? లేక పోలీసులు అరెస్టు చేశారా? అన్న విషయంపై కూడా స్పష్టత లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు" అని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు."దేశానికి చట్టాల గురించి ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో ఉన్న నాయకుడి కుటుంబ సభ్యుల పేరు ఇలాంటి వివాదాల్లో రావడం చాలా దురదృష్టకరం. బాధితురాలికి న్యాయం జరిగేలా, విచారణ నిష్పక్షపాతంగా సాగాలంటే బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. లేకుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి" అని దీ=హా ఖూూ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ అంశాల్లో రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని వారు ఆరోపించారు.

మొదటిపేజీ తరువాయి

## 11వ శతాబ్దం నాటి చోళుల రాగి పలకలు ఇండియాకు అప్పగింత

### నెదర్లాండ్స్ అంగీకరించిందన్న మోదీ

ప్రధాని మోదీ నెదర్లాండ్స్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, వ్యాపార, వాణిజ్య, రక్షణ సహా అనేక అంశాలపై చర్చలు జరిపి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. నెదర్లాండ్స్‌లో ఉన్న భారతీయ చారిత్రక వస్తువుల్ని ఇండియాకు తిరిగి ఇచ్చేందుకు ఆ దేశం అంగీకిరించింది.11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి రాగి పలకల్ని తిరిగి ఇచ్చేందుకు నెదర్లాండ్స్ అంగీకరించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా వివరాలు తెలిపారు. ఇది భారతీయులకు ఎంతో సంతోషకరమైన విషయం అని ప్రధాని అభిప్రాయపడ్డారు. "11వ శతాబ్దం నాటి చోళుల పలకల్ని నెదర్లాండ్స్.. ఇండియాకు తిరిగి ఇచ్చేయబోతుంది. దీనికి సంబంధించిన అప్పగింత ప్రక్రియలో నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో కలిసి పాల్గొన్నా. ఇందులో 21 పెద్ద పలకలు, 3 చిన్న పలకలు ఉన్నాయి. వాటిపై ప్రపంచంలోనే అత్యంత అందమైన భాషల్లో ఒకటైన తమిళం ఉంది. ఇది రాజరాజ చోళుడి తనయుడు రాజేంద్ర చోళ కాలం నాటిది.చోళుల గొప్పదనానికి ఇది నిదర్శనం. భారతీయులు చోళుల పాలన, సంస్కృతి గురించి గర్వపడుతుంటారు. ఈ పలకల్ని అప్పగించిన నెదర్లాండ్స్ ప్రభుత్వానికి, 19వ శతాబ్దం నుంచి వీటిని రక్షిస్తున్న లీడెన్ యూనివర్సిటీకి ధన్యవాదాలు" అంటూ మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోల్ని కూడా మోదీ షేర్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

## 34 నుంచి 38కి పెంచేందుకు రాష్ట్రపతి ఆమోదం

భారతీయ న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దీనికి అనుగుణంగా సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుకునేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు (జడ్జీల సంఖ్య) సవరణ చట్టం2026కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 34 మంది సుప్రీం జడ్జీల సంఖ్య ఇకపై 38కి పెరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఆదివారం వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ ప్రతిపాదనను ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నట్లు అర్జున్ రామ్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన సవరణ చట్టానికి ఈ నెల 5న మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేశారు. అనంతరం రాష్ట్రపతికి పంపగా ఆమె ఆమోదించారు. జడ్జీల సంఖ్య పెంపు నిర్ణయంపై లాయర్లు, ఇతర జడ్జీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో జడ్జీల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య పెంచడం మంచిదన్నారు. అలాగే, కేసుల పరిష్కారానికి వీలుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీంకోర్టులో నిర్మాణం చేపడుతున్న కొత్త బిల్డింగ్ ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కొత్త బిల్డింగ్ 38 మంది జడ్జీలు విధులు నిర్వర్తించేందుకు సరిపోతుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య పెరిగి 50 మందికి అయినా అందుబాటులో ఉంటుందని వికాస్ సింగ్ అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

మొదటిపేజీ తరువాయి

## భారత్‌కు మరో 20 వేల టన్నుల ఇంధనం

నాలుగు రోజుల తర్వాత ఇప్పుడు భారత్‌కు చేరింది. నౌకలో మొత్తం 21 మంది సిబ్బంది న్నారు. వారిలో ఎనిమిది మంది ఉక్రేనియన్‌లు 13 మంది ఫిలిప్పీన్స్ పౌరులు. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో హర్మూజ్ ను విజయవంతంగా దాటిన 11వ ఎల్పీజీ ట్యాంకర్ గా 'సైమీ'ని చెప్పవచ్చు.షిప్పింగ్, విదేశాంగ, రక్షణ, చమురు శాఖల సమన్వయంతో 'సైమీ' భారత్‌కు చేరుకుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలవల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. హర్మూజ్ జలసంధిలో 75 రోజులుగా అంతరాయాల కారణంగా భారత్ ముడిచమురు నిల్వలు గణనీయంగా తగ్గాయి. గడిచిన కొన్ని నెలల్లోనే భారతదేశ చమురు నిల్వలు దాదాపు 15 శాతం మేర పడిపోయాయి. ఫిబ్రవరి చివరలో ఈ సంక్షోభం ప్రారంభమైనప్పుడు చమురు నిల్వలు 107 మిలియన్ బ్యారెల్స్‌గా ఉన్నాయి. ప్రస్తుతం ఈ నిల్వలు 91 మిలియన్ బ్యారెల్స్‌కు పడిపోయాయని ఇంధన విశ్లేషణ సంస్థ కెప్లర్ తెలిపింది. కాగా, దిగుమతులు తగ్గినప్పటికీ భారతీయ రిఫైనరీలు తమ కార్యకలాపాలను యథాతథంగా కొనసాగిస్తున్నాయి. ప్రాసెసింగ్ పనుల్లో ఇప్పటివరకు ఎలాంటి కోతలు విధించకుండా స్థిరంగా నడిపిస్తున్నాయి. అయితే సరఫరాలో అంతరాయాలు కొనసాగితే రిఫైనరీల నిర్వహణ భారంగా మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ముడిచమురు ప్రాసెసింగ్ స్థాయిలను తగ్గించుకోవడం మినహా వేరే మార్గం ఉండదని విశ్లేషకులు అంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

## పోక్సో కేసు

### 10 రోజుల కస్టడీకి బండి సాయి భగీరథ్..?

బండి సాయి భగీరథ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. కాగా కేసు నిందితుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులు10 రోజుల కస్టడీకి కోరనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు నేడు లేదా రేపు మేడ్చల్ కోర్టులో కస్టడీ పిటిషన్ వేయనున్నట్లు సమాచారం.

**మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి వాంగ్మూలం**

ఈ కేసులో మైనర్ బాధితురాలిని పోలీసులు మేడ్చల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. బాధితురాలు, ఆమె తల్లి మేజిస్ట్రేట్ ఎదుట తమ వాంగ్మూలం ఇచ్చారు. సుమారు 40 నిమిషాలపాటు వారిద్దరు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డు చేశారు. పోలీసులు బాధితురాలి వాంగ్మూలాలను ఇప్పటికే రెండుసార్లు రికార్డు చేశారు.

మొదటిపేజీ తరువాయి

## బండి సాయి భగీరథ్ సరెండర్ అయిపోయాడు కదా..

ముందస్తు బెయిల్ విచారణ గురువారానికి వాయిదా పడడంతో, బండి సంజయ్ ఆదేశాల మేరకు బండి సాయి భగీరథ్‌ను నేనే సైబరాబాద్ పోలీసులకు అప్పగించానని బండి తరపు న్యాయవాది కరుణ సాగర్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే సాయి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదని.. బండి సంజయ్ ఆదేశాల మేరకు లొంగిపోయాడని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ప్రెస్ మీట్‌లో ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కిషన్ రెడ్డి బదులిస్తూ.. బండి సాయి భగీరథ్ సరెండర్ అయిపోయాడు కదా.. ఇంకా ఇష్యూ ఏముంది అని అన్నారు కిషన్ రెడ్డి. ఈ కామెంట్స్‌తో పోలీసుల వాదన వాస్తవం కాదని తేటతెల్లమైందనడంలో ఎలాంటి సందేహం లేదు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. స్టేట్ గవర్నమెంట్ పోలీస్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పోలీస్ కానీ వ్యవస్థ కానీ వేరుగా ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో మా అమిత్ షా విమానం దిగుతుంటే రాష్ట్ర పోలీసులు అనుమతి ఇవ్వలేదు. యూపీ సీఎం విమానం దిగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసులు అనుమతివ్వకపోతే పక్కనున్నట్వంటి ఒడిశా రాష్ట్రంలో దిగి.. అక్కడి నుంచి రోడ్డు వెంట వెళ్లాల్సి వచ్చింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ పోలీసులకు సంబంధించిన అంశం.. రాష్ట్ర పోలీసులకు పూర్తి అధికారం ఉంటుంది. దర్యాప్తు చేసి ఏ విషయమైనా చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది. కేంద్రప్రభుత్వానికి ఇందులో ఏం ప్రమేయం ఉండదన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రధానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ

### మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి..

నీట్ 2026 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు. ఎప్పట్లాగే సీబీఐ విచారణ జరుపుతోంది. ఇంకో కమిటీ ఏర్పాటైంది. మోదీజీ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి జవాబివ్వండి. వరుసగా పేపర్ లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షపై చర్చలో మీరు ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారు..? వరుసగా పేపర్ లీకవుతున్నా సంబంధిత విద్యాశాఖ మంత్రిని ఇంకా ఎందుకు తొలగించడం లేదు" అంటూ రాహుల్ ట్వీట్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టారు. రెండు రోజుల క్రితం కూడా నీట్ పేపర్ లీకేజీపై రాహుల్ స్పందిస్తూ.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని, లేదా దీనికి మోదీయే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాదికి సంబంధించి జరిగిన నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరుగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితుల్ని సీబీఐ అరెస్టు చేసింది.

మొదటిపేజీ తరువాయి

## ఆ ఒప్పందం జరిగితేనే భారత్‌తో బంధం కొనసాగుతుంది : బంగ్లాదేశ్

కాగా ప్రస్తుతం అమల్లో ఉన్న ఇండో-బంగ్లాదేశ్ గంగానది నీటి ఒప్పందం 1996లో జరిగింది.అప్పటి ప్రధాని షేక్ హసీనా హయాంలో కుదిరిన ఈ డీల్ ఈ ఏడాది డిసెంబర్‌తో ముగియనుంది. కొత్త ఒప్పందం కుదిరేవరకు పాత ఏర్పాట్లే కొనసాగాలని బంగ్లాదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే నీటి ఒప్పందాలకు కాలపరిమితి ఉండవద్దని ఆలంగీర్ షరతు విధించారు. కాగా, గంగానదిని బంగ్లాదేశ్‌లో పద్మా నదిగా పిలుస్తారు. అక్కడి వ్యవసాయం, పర్యావరణం, తాగునీటి వ్యవస్థలకు ఈ నది ఎంతో కీలకం. బంగ్లాదేశ్‌లోని మూడో వంతు జనాభా జీవనోపాధి కోసం ఈ నదిపైనే ఆధారపడుతున్నారు. ఫరక్కా బ్యారేజ్ వల్ల తమకు ఎండాకాలంలో నీటి ప్రవాహం తగ్గిపోతోందని బంగ్లాదేశ్ అంటోంది. దీనివల్ల నదుల్లో ఉప్పునీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని వాదిస్తోంది. మరోవైపు కోల్‌కతా పోర్టు రక్షణ కోసమే ఫరక్కా బ్యారేజ్ నిర్మించినట్లు భారత్ మొదటి నుంచి చెబుతోంది. ఈ ఇబ్బందులను అధిగమించే పేరిట బంగ్లాదేశ్ పద్మా నదిపై ఒక మెగా బ్యారేజ్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఇది 2033 నాటికి పూర్తి చేయాలని ప్రధాని తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని కమిటీ నిర్ణయించింది.

# రైతు కన్నీళ్లకు కారణం ఎవరు..?

ధాన్యం కొనుగోళ్లలో దళారుల దందా

పండించడానికి నాలుగు నెలలు.అమ్మడానికి మూడు నెలలు

దళారులు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కందాడి

మణిపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు.





(నేషనలిస్ట్ వాయిస్) యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 17

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కందాడి మణిపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రైతు కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర లేకపోవడం,కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం,దళారుల దందా కారణంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు."రైతు నాలుగు నెలలు రేయింబవళ్లు శ్రమించి పంటపండిస్తే,అమ్ముకునేందుకు మరో మూడు నెలలు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించిన రైతుకు న్యాయం చేసే వారు లేకపోవడం దురదృష్టకరం" అని మణిపాల్ రెడ్డి పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఆధిపత్యం పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం క్వింటాల్ ధాన్యాన్ని రూ.2,300లకు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అత్యవసర అవసరాల కోసం రైతులు దళారులకు రూ.1,700కే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. దీంతో ప్రతి క్వింటాల్‌పై రైతుకు సుమారు రూ.600 నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగు కోసం రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుంటున్నారని,ఆ అప్పులు తీర్చలేక చివరకు తక్కువ ధరకే ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అవినీతి అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి ధాన్యం కళ్లాల్లోనే నిల్వ ఉంచాల్సి వస్తోందని విమర్శించారు.సరైన రక్షణ లేక ధాన్యం తడిసి నష్టపోతుండగా,రైతుల కళ్లల్లో కన్నీళ్లు మాత్రమే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని ఆయన అన్నారు."రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని సాధారణ మరణంగా కాకుండా ప్రభుత్వ హత్యగా పరిగణించాలి.రైతు బతికితేనే దేశం బతుకుతుంది"అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రైతుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని,దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది.రైతుకు గిట్టుబాటు ధర,తక్షణ చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# శంషాబాద్ రాల్లగూడ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం సరికాదు

- మామిళ్ల అర్జున్ యాదవ్

శంషాబాద్. మే 17.(నేషనలిస్ట్ వాయిస్)



శంషాబాద్ రాల్లగూడ రహదారిని నిర్మించడంలో కాంట్రాక్టర్ అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాల్లగూడ రాఘవేంద్ర కాలనీ ప్రెసిడెంట్ మామిళ్ళ అర్జున్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు . రోడ్డు విస్తరణ కోసం అధికారులు రోడ్డు పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు 24 గంటల పాటు ప్రజలు అనేక వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డుపై దుమ్ము ధూళితో నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన కాంట్రాక్టర్ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని మామిళ్ళ అర్జున్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రోడ్డు పక్కన ఉన్న కాలనీల ప్రజలకు దుమ్ము ధూళితో శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే పనులను ప్రారంభించని పక్షంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తామని రాఘవేంద్ర కాలనీ ప్రెసిడెంట్ మామిళ్ల అర్జున్ యాదవ్ హెచ్చరించారు.





# నిషేధం ఎత్తివేత తో జిహెచ్ఎంసి లో బారీగా బదిలీలు..!

హైదరాబాద్: (నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల నిషేధం ఎత్తివేయడంతో పెద్ద ఎత్తున ఉద్యోగ బదిలీలు జరగబోతున్నాయి. ఇందులో బాగంగానే జిహెచ్ఎంసి పరిధిలోని మూడు కార్పొరేషన్ లలోను బదిలీల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. అయితే సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పోరేషన్ లలో బదిలీలు అంతంత మాత్రంగానే వుండే అవకాశం వుండవచ్చు. ఇటీవలనే ఈ రెండు కార్పోరేషన్ లు ఏర్పాటు కావటం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారుల సర్వీస్ ఐదారునెలలే కావటంతో వీరిలో బదిలీలు తక్కువగా వుండే అవకాశం వుంది. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ బదిలీల నిషేధం ఎత్తేసింది. మె నెలలో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలంటూ ఆదేశించింది. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగస్తులను బదిలీలు చేయాలనే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో మూడు సంవత్సరాలు ఒకే దగ్గర విధులు నిర్వహిస్తున్న అధికారులను ఇతర చోట్లకు బదిలీలు చేయనున్నారు. బదిలీల నిషేధం ఎత్తివేయక ముందు ఉదాహరణకు జిహెచ్ఎంసి అధికారి మున్సిపాలిటీ లలోకి వెళ్ళాలంటే ప్రభుత్వం ప్రత్యేక అనుమతి పొందాల్సి వుండేది. ఇదంతా ఓ పెద్ద ప్రాసెస్. కాగా ప్రభుత్వం బదిలీల నిషేధం ఎత్తివేయటంతో ఒకే దగ్గర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగస్తులను ఎక్కడికైనా బదిలీ చేయటానికి ఈజీ ప్రాసెస్ ఏర్పడింది. మె నెల చివరి నాటికి బదిలీల ప్రక్రియ పూర్తి




కాబోతుంది. ఇందుకు గాను అన్ని డిపార్ట్ మెంట్ లలో ఉద్యోగస్తుల వివరాలు, ఎంత కాలంగా పని చేస్తున్నారు, ఏ పోస్టులో వున్నారు, ఎప్పుడు ప్రమోషన్, ప్రజెంట్ పోస్టింగ్ అన్ని వివరాల మెకానిజం పూర్తి చేశారు. ఉద్యోగస్తులు ఈ నెల 8 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు బదిలీల కోసం అప్షన్ లతో కూడిన ధరఖాస్తులు పూర్తి చేశారు. ఇక 16 నుండి 24 వరకు ఉద్యోగస్తుల ధరఖాస్తుల వెరిఫికేషన్ కౌన్సిలింగ్ చేపట్టి అనంతరం 25 నుండి మె చివరి నాటికి పోస్టింగ్ ఆర్డర్ లు ఇవ్వనున్నారు.

### జిహెచ్ఎంసి లో

జిహెచ్ఎంసి లో పెద్ద ఎత్తున బదిలీలు జరగబోతున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వారిలో దాదాపు 90 శాతం అధికారులు ఏళ్ళ తరబడి కొనసాగుతున్నారు. మూడు కార్పోరేషన్ ల ఏర్పాటు తో కొంత మంది అధికారులు సిబ్బంది సైబరాబాద్,మల్కాజ్ గిరి కార్పోరేషన్ లలో కి వెళ్ళగా మిగిలిన వారు మూడు సంవత్సరాల పై బడి విధులు నిర్వహిస్తున్న వారే. సెన్సెస్ కార్యక్రమంలో వున్న అధికారులకు బదిలీల నుండి మినహాయింపు నిచ్చారు. అంటే జిహెచ్ఎంసి లో దాదాపు 60 శాతం అధికారుల బదిలీలు తప్పవు. ఇప్పటి వరకు ఇక్కడే పాతుకు పోయి అవినీతికి పాల్పడిన అధికారుల బదిలీలతో జిహెచ్ఎంసి గాడిన పడబోతుందని ఆశిద్దాం.

### టౌన్ ప్లానింగ్ లో బారీగా బదిలీలు

జిహెచ్ఎంసి లోని టౌన్ ప్లానింగ్ విభాగం లో ఓ రకంగా అరాచకం తాండవిస్తుందనే చెప్పాలి. ప్రస్తుత బదిలీల ప్రక్రియ లో టౌన్ ప్లానింగ్ లోని మెజారిటీ అధికారులు బదిలీ కాబోతున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులలో కొందరు మూడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల పొడవునా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికి స్థాన చలనం జరగబోతుంది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ మైనార్టీ సమాజమంతా ఐక్యతగా పనిచేద్దాం!!

- మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ!!

(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవస్థను, పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధిగా పనిచేస్తున్న కాంగ్రెస్ మైనార్టీ సమాజమంతా ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హాజరై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ.. మైనార్టీ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేసి కమిటీ నిర్మాణానికి సంబంధించిన అంశాలను మైనార్టీ సీనియర్ నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. మైనార్టీ సెల్ జిల్లా , పట్టణ, మండలాల అధ్యక్షులుగా ఎన్నికల కోసం దరఖాస్తు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడేవారు, ఆశావాహులను కోరడమైనది అన్నారు. మైనార్టీ నాయకులకు సంబంధించిన ఏ విషయమైనా జిల్లా డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి కి తప్పక తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, మైనార్టీ నాయకులు అక్తర్, ఎండి బాబా, డాక్టర్ కమ్మర్ రెహమాన్, ఎండి పాషా, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఏపిడబ్ల్యూజేఎఫ్ ఏపీబీజేఏ

## ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభ ఘనం

**ఇబ్రహీంపట్నం మే 17(నేషనలిస్ట్ వాయిస్):**

జర్నలిస్టుల సంక్షేమం, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపిడబ్ల్యూజేఎఫ్ ఏపీబీజేఏ ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభ ఆదివారం ఇబ్రహీంపట్నంలో అత్యంత ఘనంగా జరిగింది. మైలవరం నియోజకవర్గ నాయకత్వంలో, రాష్ట్ర ఫెడరేషన్ ప్రతినిధుల మార్గదర్శకత్వంలో జిల్లా, నియోజకవర్గ ఫెడరేషన్ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు అక్కల గాంధీ, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు ఒక బలమైన వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా: అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరితగతిన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి. ఇండ్ల స్థలాలు లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, హౌసింగ్ పథకాలను వర్తింపజేయాలి. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. జర్నలిస్టులు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని, వారి సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వక్తలు స్పష్టం చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని నాయకులు ఈ మహాసభ వేదికగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మరియు మైలవరం నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ ఫెడరేషన్ నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, ప్రతినిధులు పాల్గొన్నారు.







# వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీలలో ఏలూరు జిల్లాకు పెద్దపీట

## - గొల్ల కిరణ్, షేక్ రియాజ్ షరీఫ్‌లకు కీలక బాధ్యతలు

## - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలతో నియామక ఉత్తర్వులు జారీ

**పోలవరం, మే 17 (నేషనలిస్ట్ వాయిస్):**

మాజీ అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఉమ్మడి ఏలూరు జిల్లాకు పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీలలో అగ్రతాంబూలం ఇచ్చింది. జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలకు రాష్ట్రస్థాయిలో ప్రాధాన్యత కల్పిస్తూ కీలక బాధ్యతలను అప్పగించింది. పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం అధికారిక పత్రికా ప్రకటన విడుదలైంది. నియోజకవర్గాల వారీగా పదవుల వివరాలు ప్రకారం రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా గొల్ల కిరణ్:, దెందులూరు నియోజకవర్గానికి చెందిన చురుకైన నాయకుడు గొల్ల కిరణ్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారు. దళిత సామాజికవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పదవి వరించింది. అలాగే రాష్ట్ర సోషల్ మీడియా విభాగ కార్యదర్శిగా షేక్ రియాజ్ షరీఫ్: పోలవరం నియోజకవర్గానికి చెందిన యువనేత షేక్ రియాజ్ షరీఫ్‌కు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై పార్టీ గళాన్ని బలంగా వినిపించేందుకు గానూ 'రాష్ట్ర సోషల్ మీడియా విభాగ కార్యదర్శి'గా అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించారు. ఏలూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతలకు రాష్ట్ర కమిటీలలో సముచిత స్థానం దక్కడం పట్ల జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గొల్ల కిరణ్, షేక్ రియాజ్ షరీఫ్‌లకు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అధిష్ఠానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు వీరిద్దరూ శాయశక్తులా కృషి చేస్తారని జిల్లా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సముద్రాల సూర్యనారాయణ భౌతికకాయానికి నివాళులు అర్పించిన - వడ్డెబోయిన

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 17**

ఖమ్మం నగర డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ రావు తండ్రి గారు సముద్రాల సూర్యనారాయణ ఆకస్మికంగా మరణించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహా రావు ప్రకాష్ నగరంలోని బీర్జాల వారి తోటలోని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేసి వారి కుటుంబాన్ని ఓదార్చినారని తెలియజేయుచున్నాము ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ సముద్రాల సూర్యనారాయణ కుటుంబం నాకు మంచి ఆప్త మిత్రులు అని శ్రీనివాస్ రావు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అంచలు అంచలుగా ఎదిగారు అని వారి మరణం నాకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినారు సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు బెడదం సత్యనారాయణ నగర కాంగ్రెస్ కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ నగర ప్రముఖులు దడాల రఘు 25 వ డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ 25 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ కుటుంబ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ రావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




# ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రయివేటీకరణ ప్రయత్నం తగదు

## - ఎంప్లాయీస్ యూనియన్

## రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.ఆలీ

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే17 (నేషనలిస్ట్ వాయిస్)**

ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేయడం తగదని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే కొనుగోలు చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఆలీ డిమాండ్ చేశారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘ సభ్యులు ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీ గేటు వద్ద నిర్వహించిన రెండోరోజు ధర్నాలో ఆలీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే కొనుగోలు చేయాలని, మూసివేసిన ఆర్టీసీ డిపోలను తిరిగి తెరవాలని, ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అప్కాస్ లో చేర్చి వారికి ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వారికి అప్పగించే విధానాన్ని విడనాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషనర్ ను వెంటనే నియమించాలని, ఈలోపు తాత్కాలిక భృతి ప్రకటించాలని , డి.ఎ. బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీకి సంబంధించిన ముప్పై తొమ్మిది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన రెండురోజుల ఆందోళనను విజయవంతం చేసిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డిమాండ్లపై యాజమాన్యం స్పందించకపోతే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. .సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూసిబ్బంది రెండు రోజులుగా ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావటం విశేషం. ఈ కార్యక్రమానికి డిపో కమిటీ అధ్యక్షుడు టి.బుజ్జి బాబు , రాష్ట్ర మెయింటెయినెన్స్ కమిటీ సభ్యుడు శివ, కోశాధికారి నరసింహా, వీరన్న, భాషా, తదితరులు నాయకత్వం వహించారు.




# ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ కుట్ర

## తిమ్మాపురం మహేందర్ రెడ్డి డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి

**(నేషనలిస్ట్ వాయిస్) రామన్నపేట మండలం మే 17**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో వడ్ల కొనుగోలు విషయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుల వ్యవహార శైలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే విధంగా, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నంగా ఉందని జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎప్పటికప్పుడు నియోజకవర్గంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 48 గంటలలోనే డబ్బులు జమ చేస్తుందని తెలియజేశారు. మండలంలోని ఏ గ్రామంలో లేనిది ఇంద్రపాలనగరం గ్రామంలో రాస్తారోకోలు, ధర్నాల పేరుతో ఎందుకు అలజడులు సృష్టిస్తున్నారని మండల ప్రజలు గ్రహించాలని కోరారు. ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సాఫీగా దాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ మరియు బీఆర్ఎస్ నాయకులు రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులకు సహకరించాల్సింది పోయి ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను, మండల కాంగ్రెస్ నాయకులను రాస్తారోకోలు, ధర్నాలు చేసి బద్నాం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ సంఘటనలను ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని అన్నారు. మరొకసారి వడ్ల కొనుగోలు విషయంలో గ్రామ రైతులను గందరగోళం సృష్టించే విధంగా వ్యవహరిస్తే ప్రతి చర్య కఠినంగా ఉంటుందని జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మద్దిశెట్టి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం, ఏ.కొండూరు మండలం, పాత రేపూడి గ్రామానికి చెందిన ఎన్సీపీ పార్టీ నియోజకవర్గ నాయకులు మాలమంటి వెంకటరత్నం బాబాయి మాలమంటి అదాము ఈనెల 16వ తేదీన అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలుసుకొని ఎన్సీపీ పార్టీ ఎన్ వై సి జాతీయ కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి సామేలుఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్, రంగు మాధవాచారి, తేనేటి ఇమ్మానియేల్, గాంధీ తిరుపతిరావు, పఠాన్ ముని, సైదా బేగం, కూరపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బడీడు పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేరడం ఆందోళనకరం.. సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 17(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరుగుతున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడీడు పిల్లలు మూడింట రెండో వంతు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడగలిగినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం పది మరియు ఇంటర్ లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిత, అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మరమట్, డి ఇ ఓ లలిత, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, అలీ బిన్ అహమ్మద్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 17(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, కాగజ్ నగర్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ ఇంటర్నేషనల్ ఎన్జీవో ల సహకారంతో నిర్వహిస్తున్న పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలిని గ్రామంలో కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి 200 మంది గ్రామస్తులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం,రెండు కిలోల గోధుమపిండి, రెండు కిలోల పప్పు, ఒక కిలో ఉప్పు, మిర్చి పౌడర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు గ్రామస్తులు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు మంచి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్, పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ కనపరచిన అమరచింత విద్యార్థి

**కరీంనగర్ (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్రస్థాయి లో నిర్వహించిన ఎంసెట్ ఫలితాల్లో అమరచింతకు చెందిన విద్యార్థిని సుజాహత్ ప్రతిభ కనపరిచినది నేడు వెలబడిన ఎంసెట్ ఫలితాల్లో 146 ర్యాంకు సాధించింది రాష్ట్ర స్థాయిలో కనపరిచిన ఫార్మసీ అగ్రికల్చర్ విభాగంలో సత్తా చాటిన విద్యార్థిని సుజాహత్ ను కళాశాల యజమాన్యం విద్యా అభిమానులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# పోలవరం నిర్వాసితులందరికీ న్యాయం చేశాకే గ్రామాల తరలింపు!

## - లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం: సీపీఎం జిల్లా నాయకురాలు మొడియం నాగమణి హెచ్చరిక

## - పాత సర్వేతో తీవ్ర అన్యాయం.. వందలాది అర్హుల కుటుంబాలు గాలిలోకి!

## - మండలం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని పరిహారం చెల్లించాలి.

**కుకునూరు, మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయి పరిహారం అందించిన తర్వాతే గ్రామాల తరలింపు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మొడియం నాగమణి డిమాండ్ చేశారు.ఆదివారం నాడు మద్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీలో సీపీఎం జిల్లా నాయకులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు అధ్యక్షతన నిర్వాసితుల భారీ బహిరంగ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగమణి ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం 2017 నాటి పాత సర్వేను ఆధారంగా చేసుకొని పరిహారం చెల్లించాలనుకోవడం దుర్మార్గమని నాగమణి విమర్శించారు. ఆ సర్వేలోని అవకతవకల వల్లే వందలాది అర్హులైన కుటుంబాలు అనర్హుల జాబితాలోకి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు కార్యాలయాల చుట్టూ తిరిగినా, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం దారుణమన్నారు. దీనికి తోడు, అనర్హుల జాబితాలో ఉన్నవారికి ప్యాకేజీ ఇవ్వబోమని ఐటీడీఏ పీవో మాట్లాడటం నిర్వాసితులను అవమానించడమేనని మండిపడ్డారు. “పరిహారం పూర్తిగా అందే వరకు, అన్ని హక్కులు కల్పించే వరకు నిర్వాసితులెవరూ గ్రామాలను ఖాళీ చేసే ప్రసక్తే లేదని !“ మొడియం నాగమణి, సీపీఎం జిల్లా నాయకురాలు తెలిపారు. అలాగే నిర్వాసితుల పక్షాన సీపీఎం నాయకులు ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు: పరిహారం పంపిణీకి మండలం మొత్తాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించాలి.అలాగే 41.15 కాంటూరు పరిధిలో తరలించనున్న గ్రామాల్లో ప్రభుత్వం 25 రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి.రూ.గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన రూ.10 లక్షల పరిహార హామీని ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి.సొంతంగా ఇల్లు కట్టుకునే వారికి, స్థలం కావలసిన వారికి




ప్రభుత్వం పెంచిన అదనపు లక్ష రూపాయలను వెంటనే విడుదల చేయాలి.గ్రామాలు తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసిత కుటుంబాలు ఎదుర్కొంటున్న నష్టాన్ని క్షేత్రస్థాయిలో తిరిగి అధ్యయనం చేసి న్యాయం చేయాలని, లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని నాగమణి హెచ్చరించారు. ఈ మహాసభలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, మండల నాయకులు కోట మోహన్ రావు, మేడిపల్లి బాబు, చీరవల్లి శాఖ కార్యదర్శి షేక్ ఖాసీం, సభ్యులు పోచారపు వెంకటేశ్వర్లు, కోట రామలక్ష్మి, మిడియం కృష్ణ, ఊకె ముత్తయ్య, సరియం హరినాద్, సోడే సత్యవతి, దుర్గ భవానిలతో పాటు నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులు, యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు






**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 17 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా 7వ రోజు చివరి రోజు కార్యక్రమం లో భాగంగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ముగింపు వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ యం యస్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాన ుసారం ఈ నెల11-5-26 నుండి 17-5-26 వరకు ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు కళాశాల లో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది అని ఇందులో భాగంగా యోగ, లైబ్రరీ పుస్తక ప్రదర్శన, కాలేజీలోనే వివిధ విభాగాలు నిర్వహించిన కార్యక్రమాల యొక్క ఫ్లెక్సీ ల ప్రదర్శన మరియు ఆన్ లైన్ ఎఐ అవేర్ నెస్ ప్రోగ్రామ్ లాంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి అవకాశాలు మెరుగు పడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ పేపర్ మిల్స్ జనరల్ మేనేజర్ శ్రీ యం ఎస్ గిరి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అనేక విషయాలు నేర్చుకోవడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమా లు విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు, అలాగే కాలేజీ అభివృద్ధి కి ఎస్ పి ఎమ్ మిల్లు తరపున కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డా లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తిని పొందారని అలాగే ఎస్ పి ఎమ్ మిల్లు వారు కాలేజీ అభివృద్ధికి చేస్తున్న సహాయ సహకారాలు చాలా అభినందనీయమని అలాగే భవిష్యత్ లో కూడా వారి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కలాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్దన్ మాట్లాడుతూ ఈ కలాశాల కంటే ముందు నడిచిన ఎస్ కె ఇ డిగ్రీ కళాశాల స్థాపనలో యస్ పి ఎమ్ వారి సహాయ సహకారాలు మరువలేనివి అలాగే భవిష్యత్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కూడా వారి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎమ్ ఎస్ గిరి ప్రిన్సిపాల్, స్టాఫ్ మరియు విద్యార్థులు మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ యం యస్ శ్రీదేవి కూడా టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ మెంబర్లు శ్రీమతి శారద, ముంజం రాజేశ్వర్, తూడూరు దత్తాత్రేయ డా దేవేందర్, వెంకటేశ్వర్లు, రోజ్ మేరీ, కృష్ణవేణి, ఇతర టీచింగ్ స్టాఫ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**శంకరపట్నం మే 17, (నేషనలిస్ట్ వాయిస్)**

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆధునిక సదుపాయాలు, మెరుగైన బోధన విధానాలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు.ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా



ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారని, ఇది ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని అన్నారు.ఈ సందర్భంగా శంకరపట్నం కేజీబీవీకి చెందిన విద్యార్థిని పి. స్వాతిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఆమె 978 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ కష్టపడి చదివి అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం ఇతర విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు.విద్యార్థిని పి. స్వాతికి ప్రోత్సాహకంగా ప్రశంసాపత్రంతో పాటు నగదు పురస్కారం అందజేసి సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యా వారోత్సవాల సందర్భంగా ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులను కూడా అధికారులు అభినందించి సత్కరించారు.

# పోలీస్ అధికారులు,సిబ్బంది పని ఒత్తిడిని అధిగమించేందుకే క్రికెట్ పోటీలు

- జిల్లా ఎస్పీ బీ.ఉమామహేశ్వర్
- ఉత్కంఠ భరితంగా సాగిన పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్
- చీరాల సబ్ డివిజన్ జట్టుపై విజయం సాధించిన జిల్లా హెడ్ క్వార్టర్ టీమ్





**బాపట్ల : మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది పని ఒత్తిడిని అధిగమించి మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని బాపట్ల జిల్లా ఎస్పీ బీ.ఉమామహేశ్వర్ తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ మైదానములో జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బందితో క్రికెట్ టోర్నమెంట్ ను ఇటీవల ప్రారంభించడం జరిగింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో చీరాల సబ్ డివిజన్ జట్టుపై హెడ్ క్వార్టర్ జట్టు అద్భుత విజయం సాధించింది.ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అద్భుతమైన బ్యాటింగ్ తో హెడ్ క్వార్టర్ టీమ్ 20 ఓవర్లలో 180 పరుగులు చేసింది.జిల్లా ఎస్పీ క్రీడాకారులకు కప్ ను అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....పోలీస్ శాఖలో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందిపై పని ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు.పని ఒత్తిడి నుండి బయ టపడి మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించేందుకు క్రీడలు ఎంతో దోహదప డతాయన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని బాపట్ల జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది పని ఒత్తిడి నుండి ఉపశమనం పొంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ క్రీడా మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆదివారం చీరాల సబ్ డివిజన్ జట్టు,హెడ్ క్వార్టర్ జట్టులకు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో హెడ్ క్వార్టర్ జట్టు విజయం సాధించి ందన్నారు.పూర్తిగా స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ టోర్నమెంట్ లో గెలుపు,ఓటములు సమానమన్నారు. క్రీడల వలన నాయకత్వ లక్షణాలు పెరగడంతో పాటు,సమిష్టి కృషి అలవడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సీసీఎస్ డీఎస్పీ పీ.జగదీష్ నాయక్,ఎస్బీ సీఐ జీ.నారాయణ,ఎస్బీ - 2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు,సీసీఎస్ ఇన్స్పెక్టర్ పీ.ప్రేమయ్య,ఆర్.ఐ లు మౌలుద్దీన్,ప్రదీప్,చీరాల 2 టౌన్ సీఐ శశి కుమార్,ఇతర పోలీస్ అధికారులు,చీరాల సబ్ డివిజన్,జిల్లా హెడ్ క్వార్టర్స్ జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు!

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ మరియు పోలీసులు.. సులభంగా సాగిన దర్శనాలు





**బుట్టాయిగూడెం (నేషనలిస్ట్ వాయిస్):**

శ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి దేవస్థానం భక్తుల జనసందోహంతో పోటెత్తింది. ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ప్రస్తుత ఎండల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంలో భక్తుల దాహార్తిని తీర్చడానికి పలు చోట్ల మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు.అలాగే ఎండదెబ్బ తగలకుండా భక్తులు వేచి ఉండే ప్రధాన ప్రాంతాల్లో, క్యూ లైన్లలో అవసరమైన మేర నీడ కోసం టెంట్లు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. తోపులాటలు లేకుండా క్రమబద్ధీకరణ భక్తులకు అమ్మవారి దర్శనం సులభంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేలా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ముఖ్యంగా నైవేద్యాలు సమర్పించే ప్రాంతంలో, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశంలో ఎటువంటి తోపులాటలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులు, స్వచ్ఛంద వాలంటీర్ల సహాయంతో క్యూ లైన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులను క్రమబద్ధీకరిం చారు.భారీగా వాహనాలు తరలివచ్చినప్పటికీ, భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. వాలంటీర్లు, పోలీసులు సమన్వయంతో వ్యవహరిస్తూ పార్కింగ్, ప్రధాన రహదారులను క్రమబద్ధీకరించారు. దీనితో భక్తులు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో అమ్మ వారిని దర్శించుకుని తిరుగుప్రయాణ మయ్యారు. ఆలయ కమిటీ సమర్థవంతమైన నిర్వహణపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# ప్రభుత్వ ఆహార పథకాల్లో లోపాలుంటే సహించేది లేదు రాష్ట్ర ఫుడ్ కమిషనర్ మెంబర్ గంజి మాల రమాదేవి

- హాస్టళ్లు, అంగన్‌వాడీలు, రేషన్ బియ్యంపై ప్రత్యేక నిఘా
- రోడ్డు పక్కన హోటళ్లు, ఫుడ్ బండ్లపై జిల్లా అధికారుల పర్యవేక్షణ

**ఆంధ్రప్రదేశ్ మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**



రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ సరఫరా ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ గంజి మాల రమాదేవి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా ప్రజలకు అందుతున్న ఆహార భద్రతను పర్యవేక్షించడమే తమ ప్రధాన బాధ్యతని ఆమె పేర్కొన్నారు. ఇటీవల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె, ఫుడ్ కమిషన్ బాధ్యతలపై స్పష్టతనిచ్చారు:ప్రభుత్వ హాస్టళ్లలో పెట్టే భోజనం, అంగన్‌వాడీ స్కూళ్లలో ఇచ్చే పౌష్టికాహారం, పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం నాణ్యతను నిరంతరం తనిఖీ చేస్తాం. ఎక్కడైనా లోపాలు ఉంటే నేరుగా రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటాం. అలాగే సాధారణంగా రోడ్డు పక్కన ఉండే హోటళ్లు, చిన్న చిన్న ఫుడ్ బండ్లపై మాకు ఎక్కువగా ఫిర్యాదులు వస్తుంటాయి. అయితే, వీటిని స్థానికంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలోనూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉంటారని, వారు వీటిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లు, రేషన్ బియ్యం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారానికి సంబంధించి ఎలాంటి సమస్యలున్నా, నాణ్యత లోపించినా ప్రజలు నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ పిలుపునిచ్చారు. బాధితులు లేదా సమాచారం తెలిసిన వారు 9490551117 అనే నంబర్‌కు సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ మెంబర్ గంజిమాల రమాదేవి భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయకేతనం...

**దేవరకద్ర, మే 17 ప్రజావిక్షణం**

ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన ఎప్సెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. వీరిని కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ
రబ్ షా స్టేట్ 1946 వ ర్యాంక్,
సన స్టేట్ 3982 వ ర్యాంక్,
కౌశిక్ స్టేట్ 4035 వ ర్యాంక్ , దుతి శ్రీ స్టేట్ 4244 వ ర్యాంక్,
మౌనిక స్టేట్ 4522 వ ర్యాంక్ ,
తిరుపతమ్మ స్టేట్ 5853 వ ర్యాంక్ ,
పాయల్ సింగ్ స్టేట్ 6461 వ ర్యాంక్ ,
సంజన స్టేట్ 7140 వ ర్యాంక్,
అజీజ్ స్టేట్ 9805 వ ర్యాంక్,
స్ఫూర్తి స్టేట్ 9927 వ ర్యాంక్
సాధించారు వీరితోపాటు 15 వేల ర్యాంకులోపు 24 మంది విద్యార్థులు 20వేల ర్యాంకులోపు 35మంది విద్యార్థులు సాధించారని తెలిపారు సాధించాలనే సంకల్పం విద్యార్థులైతే సాధింప చేసే సమర్థత మాది అంటూ అధ్యాపకులు అందరూ కూడా ఎంతో కష్టపడి నాణ్యమైన విద్యను అందించి ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ఎప్ సెట్ ఇంచార్జ్ షాకీర్ యాజమాన్య సభ్యులు సతీష్ రెడ్డి మరియు అధ్యాపకులు హుస్సేన్, రత్నాకర్,గోవిందరాజులు, షబ్బీర్ అహ్మద్, మహేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన సిఐ నీ కలిసిన బిఆర్ఎస్ పార్టీ యూత్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 17 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఎస్ హెచ్ ఓ మహేందర్ సిఐ ని ఎల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పూలమొక్కను అందించారు. వీరిలో బొౖర సురేష్, చిట్యాల కమలాకర్, మంద క్రాంతి కుమార్, మద్దెల తిరుపతి, వస్కుల అనిల్ తదితరులు ఉన్నారు.



# సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.. అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**మార్కాపురం మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

ఈనెల 21 నుంచి జూన్ 4వ తేదీ వరకు జిల్లా లో జరగనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో ఆదివారం విద్యాశాఖ తోపాటు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యుత్ నీటి సౌకర్యం, అలాగే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లను లేకుండా చూడాలన్నారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 22 కేంద్రాల్లో 9502 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయబోతున్నారని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. అదేవిధంగా సమస్యల కోసం 08592281275 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఆయా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆర్ఐవో కె. ఆంజనేయులు, సభ్యులు రమణారెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్ వో రాహుల్, ఇతర అధికారులు పాల్గొన్నారు..



# కళాశాల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తా..

## - మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్





**దేవరకద్ర మే 17 ప్రజా నేషనలిస్ట్ వాయిస్**

కళాశాల అభివృద్ధి కోసం తాము నిరంతరంగా కృషి చేస్తామని పాలమూరు మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మరియు 'విద్యా వారోత్సవాల' ముగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి, వారికి సీస్సార్ నిధుల ద్వారా ప్రోత్సాహకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, విచ్చేసి విద్యార్థులను అభినందించారు. అలాగే స్థానిక 24వ వార్డు కార్పొరేటర్ బి. రాధా గోవర్ధ న్ గౌడ్,విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతు క్రీడలు మరియు ఇతర పోటీల్లో విద్యార్థులు కనబరిచిన ఉత్సాహం, గెలుపు



సాధించాలనే పట్టుదల అభినందనీయమనిఆమె కొనియాడారు. విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా భావించి తీర్చిదిద్దిన కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలుఆమె తెలిపారు. ఒక సామాన్య గృహిణిగా, గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన తాను నేడు మేయర్‌గా బాధ్యతలు చేపట్టడం వెనుక ఉన్న కృషిని వివరిస్తూ విద్యార్థులకు ఆమె స్ఫూర్తిని నింపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరియు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విద్యకు ఇస్తున్న ప్రాముఖ్యతను ఆమె వివరించారు. కళాశాల అభివృద్ధికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని విన్నపం (లెటర్ )రూపంలో అందజేస్తే, ఎమ్మెల్యే గారితో చర్చించి త్వరగా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరుల సేవే పరమావధిగా జీవించిన ఈ ఎల్ నారాయణ చిరస్మరణీయులు

## - ఆహార,శాస్త్ర సాంకేతిక కళాశాల విశ్రాంత అసోసియేట్ డీన్ డాక్టర్. డీ.విష్ణు శంకర్

**బాపట్ల : మే 17 ( నేషనలిస్ట్ వాయిస్ )**

పరుల సేవే పరమావధిగా జీవించిన ఈ ఎల్ నారాయణ చిరస్మరణీయులని బాపట్ల ఆహార,శాస్త్ర సాంకేతిక కళాశాల విశ్రాంత అసోసియేట్ డీన్ డాక్టర్. డీ.విష్ణు శంకర్ కొనియాడారు. ఈ ఎల్ నారాయణ 25 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని టౌన్ హాల్ నందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.డీ.విష్ణు శంకర్ మాట్లాడుతూ.....మానవత్వానికి చిరునామాగా ఈ ఎల్ నారాయణ ముందుకు నడిచారని అన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి,మూఢనమ్మకాలను రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి అనితర సాధ్యం అని పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలో వినియోగదారుల సంఘం,విశ్వభారతీ,ఫిలిం క్లబ్,విజ్ఞాన సమితి వంటి పలు సంస్థల స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త కె.రమణ కుమార్,ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్.పీసీ సాయిబాబు,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎరువుల, ఇంధన ధరల పెంపుతో రైతాంగంపై తీవ్ర భారం

## ఏపీ రైతు సంఘం ఆగ్రహం

**ఏలూరు, మే 17 (నేషనలిస్ట్ వాయిస్ )**

2026 ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే ఎరువుల కంపెనీలు, కేంద్ర ప్రభుత్వం కలిసి రైతాంగంపై మోయలేని భారం మోపుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధాలను సాకుగా చూపుతూ వ్యవసాయానికి అత్యంత అవసరమైన కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఒకటికి రెండుసార్లు పెంచి, రైతులను నిలువునా ముంచుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆదివారం ఏలూరులోని 'అన్నే భవనం'లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఎరువుల కంపెనీలు తమ లాభాలను కాపాడుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని, కేవలం 15 రోజుల వ్యవధిలోనే కాంప్లెక్స్ ఎరువుల ధరలను రెండుసార్లు పెంచాయని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ చర్య వల్ల వ్యవసాయ రంగం తీవ్ర ప్రతికూల ప్రభావానికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

"కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని 'ఫ్యాక్ట్' ఎరువుల కంపెనీ తాము తయారు చేసే రసాయన ఎరువుల ధరలను మరోసారి పెంచడం అత్యంత దుర్మార్గం. ప్రభుత్వ రంగ సంస్థే ఇలా ధరలు పెంచితే... అది ఇతర ప్రైవేటు, సహకార ఎరువుల కంపెనీలకు కూడా ధరలు పెంచుకోవడానికి మార్గం సుగమం చేసినట్లు అవుతుంది." అని కె. శ్రీనివాస్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం గుడ్డిగా అనుమతులు ఇస్తూ, సామాన్య రైతును సంక్షోభంలోకి నెట్టేస్తోందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రం జోక్యం చేసుకుని, కంపెనీలకు అదనపు రాయితీలు (సబ్సిడీలు) ఇచ్చి రైతులపై భారం పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎరువుల ధరల భారంతో కుంగిపోతున్న రైతుకు, మరోవైపు ప్రభుత్వ ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 కి పైగా పెంచి కోలుకోలేని దెబ్బ కొట్టాయని శ్రీనివాస్ పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో దశలవారీగా మరో రూ. 10 వరకు ధరలు పెంచేందుకు ఆయిల్ కంపెనీలు వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. ట్రాక్టర్ల దుక్కులు, బోర్ల మోటార్లు, రవాణా ఖర్చులు పెరిగి లక్షలాది మంది రైతుల బడ్జెట్ తలకిందులు కానుంది. ఒకవైపు ఎరువులు, మరోవైపు ఇంధన ధరలను పెంచుకుంటూ పోతే వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలోకి కూరుకు పోతుందని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే సమీక్షించుకోవాలని హితవు పలికారు. పెంచిన ఎరువులు, పెట్రోల్, డీజిల్



ధరలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని కె. శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 17 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని తెలియజేప్పే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్ )ను నగరంలోని పలు ప్రాంతాల లో సోమవారం నిర్వహిస్తు న్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధా విధిగా హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా నందిగామ సీనియర్ జర్నలిస్టు ఆకుల వెంకట నారాయణ

**నందిగామ ప్రతినిధి మే-17 (నేషనలిస్ట్ వాయిస్)**



ఆంధ్రప్రదేశ్ నందిగామ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల వెంకట నారాయణ ఆదివారం నియమితులయ్యారు. ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం లో ఆదివారం జరిగిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభలలో ఎవి నారాయణ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి ఆంజనేయులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఎవి నారాయణ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లా లోని పలువురు పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవి నారాయణ జిల్లా మహాసభలలో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా లో జర్నలిస్టు ల సమస్యలు, ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని కోరారు. నందిగామలో జర్నలిస్టు మిత్రులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టు సమస్యలపై యూనియన్ నాయకులతో కలిసి పని చేయటం జరుగుతుందని తెలిపారు. నందిగామలో జర్నలిస్టు లకు ఫెడరేషన్ అండగా వుంటుందని తెలిపారు. ఎవి నారాయణ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమితులు కావటం పట్ల నందిగామ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గంగా హారతిలో పాల్గొన్న పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ..

**దేవరకద్ర మే 17 నేషనలిస్ట్ వాయిస్**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినా రిషికేష్ లోని త్రివేణి ఘాట్ వద్ద ఆదివారం రాత్రి గంగానది తీరంలో నిర్వహించిన గంగా హారతిలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ పాల్గొన్నారు. దీపాల వెలుగులు వేద మంత్రోచ్ఛారణల మధ్య డీకే అరుణమ్మ గంగామతకు ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా ఆధ్యాత్మిక చింతన వాతావరణం లో భక్తులతో కలిసి ఆమె హారతి నిర్వహించారు.



# వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంతెన సోమరాజు

## - ఎంపీపీ గంజి మాల రామారావు ఆధ్వర్యంలో ఘన సన్మానం!



**కొయ్యలగూడెం, మే:17(నేషనలిస్ట్ వాయిస్)**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ తెల్లం బాలరాజు కోరిక మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన మంతెన సోమరాజు సన్మాన కార్యక్రమం కొయ్యలగూడెంలో అత్యంత వైభవంగా జరిగింది. టౌన్ ప్రెసిడెంట్ నూకల రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఎంపీపీ గంజి మాల రామారావు నూతనంగా ఎన్నికైన మంతెన సోమరాజుకు పూలమాలలు వేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా నిలవడంలో సోమరాజు చేసిన కృషిని ఈ సందర్భంగా ఎంపీపీ ప్రత్యేకంగా అభినందించారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, తెల్లం బాలరాజు నాయకత్వంలో మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే "పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుంది. మంతెన సోమరాజు నియామకం కొయ్యలగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది." అని గంజి మాల రామారావు తెలిపారు. అంతేకాకుండా ఎంపీపీ గంజి మాల రామారావుతో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంటా శ్రీను, ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికెన శ్రీను, ఏలూరు జిల్లా విభాగం అధ్యక్షుడు చిటికెన నాగర్జునలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన మహోత్సవంలో మండల, టౌన్ పరిధిలోని పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు: మారిశెట్టి శ్రీను (మండలం బిసి సెల్ అధ్యక్షుడు), నాగేశ్వరావు (మాజీ మండల ప్రెసిడెంట్), ఆకుల (సోషల్ మీడియా ప్రతినిధి), ఏలేటి భాస్కర్ (టౌన్ యూత్ ప్రెసిడెంట్), అఖిల్ (కొయ్యలగూడెం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షుడు), పూలపల్లి రవి (కొయ్యలగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్), యువ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జినిగి కిషోర్, ముప్పిడి మనోజ్, బన్నీ, కడిమి నవీన్, ఊసల, పొలపాకుల దుర్గారావులతో పాటు నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన...చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే..

## - క్యాంపు కార్యాలయంలో కోలాహలం

**చింతలపూడి, మే 17:(నేషనలిస్ట్ వాయిస్)**

విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని చింతలపూడి నియోజకవర్గానికి చేరుకున్న శాసనసభ్యులు (ఎమ్మెల్యే) సొంగా రోషన్ కుమార్‌కు నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. ఆయన రాకతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక్కసారిగా సందడిగా మారింది. తమ ప్రియతమ నాయకుడిని కలుసుకుని, శుభాకాంక్షలు తెలియజేయడానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. దీంతో కార్యాలయ ప్రాంగణమంతా జనసందోహంతో కిక్కిరిసిపోయింది. కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. చెదరని చిరునవ్వుతో అందరినీ స్వాగతిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే "ఎమ్మెల్యే విదేశీ పర్యటన ముగించుకుని రావడం సంతోషంగా ఉంది. ఎప్పటిలాగే ఆయన అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తున్నారని " అని పలువురు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. తనను కలవడానికి వచ్చిన అభిమానులు, నాయకులతో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే, అందరి మనసులను గెలుచుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# విజయవాడకు పోలవరం నియోజకవర్గం నుండి కదిలిన దళిత జనవాహిని, డప్పు కళాకారులు

## - జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన కొండయ్య, రామకృష్ణ





**బుట్టాయగూడెం మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా దళితుల అభ్యున్నతి కోసం క్రీడా పోటీలు, చెక్కభజన ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ముగింపు సందడిలో భాగంగా ఈరోజు (మే 17, ఆదివారం) సాయంత్రం విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "దళితుల ఆత్మగౌరవ గుండెచప్పుడు" బహిరంగ సభ, డప్పు కళాకారుల భారీ ర్యాలీని తలపెట్టారు. ఈ మహాసభకు పోలవరం నియోజకవర్గం పరిధిలోని బుట్టాయిగూడెం, టీ. నర్సాపురం మండలాల నుండి దళితులు, డప్పు కళాకారులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మరియు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ ల నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవాడలో అత్యంత వైభవంగా జరగనుంది. విజయవాడలో జరిగే ఈ భారీ బహిరంగ సభకు తరలివెళ్తున్న డప్పు కళాకారుల, దళిత ప్రతినిధుల వాహనాలను పోలవరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొండయ్య మరియు బీజేపీ పార్టీ నాయకులు రామకృష్ణ జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: "దళితుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేందుకు, వారి హక్కుల సాధనకై విజయవాడలో నిర్వహిస్తున్న 'గుండెచప్పుడు' సభకు పోలవరం నియోజకవర్గం నుండి ఇంత పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం హర్షణీయం. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డప్పు కళాకారులు మరియు దళిత సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాహనాల ప్రారంభోత్సవం అనంతరం 'జై భీమ్' నినాదాలు, డప్పు వాయిద్యాల మోతలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

# ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్

**బాపట్ల : మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదాంను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల పర్యవేక్షణ,రికార్డుల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జీ.గంగాధర్ గౌడ్,బాపట్ల ఆర్డీఓ పీ.గ్లోరియా,తహసీల్దార్ ఎస్ కే సలీమా,ఎన్నికల పర్యవేక్షకులు షఫీ,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు మే 17(నేషనలిస్ట్ వాయిస్)**

గిద్దలూరు నియోజకవర్గం క్రిష్ణంశెట్టి పల్లి పంచాయతీ పరిధిలోని పెద్దచెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని " ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి. రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన భవన నిర్మాణంతో స్థానిక పిల్లలకు, తల్లులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా మండల నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు పెద్దచెరువు గ్రామ ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.




# మార్కాపురంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

## - ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిర్వహణ

## - అర్జీలతో రావాలని కలెక్టర్ ఎం. విజయ సునీత పిలుపు

**మార్కాపురం, మే 17:(నేషనలిస్ట్ వాయిస్)**



మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 18వ తేదీ సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసి, సంబంధిత అధికారులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌కు రాలేని వారి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా కలెక్టర్ వివరించారు: ప్రజలు ఎవరైనా సరే 1100 నెంబర్‌కు కాల్ చేసి తమ అర్జీలను నమోదు చేసుకోవచ్చు. అలాగే తాము ఇచ్చిన అర్జీ ఏ దశలో ఉందో (స్టేటస్) కూడా ఈ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు. నేరుగా ఎవవనెశీయఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించి కూడా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజయ సునీత కోరారు.

# ఖమ్మం టు భద్రాచలం 4స్టాపులతో డీలక్స్ బస్సులు సర్వీసులు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 17**



ఖమ్మం - భద్రాచలం మార్గంలో నడుపబడుతున్న 07 డీలక్స్ బస్సులను ప్రయాణీకుల వరుస విజ్ఞప్తుల మేరకు తేదీ. 18.05.2026 నుండి కేవలం 04 స్టేజీల లో మాత్రమే బస్సులు ఆగేలాగా అనగా, వైరా, ఏన్కూరు, కొత్తగూడెం మరియు పాల్వంచ స్టేజ్ ల వద్ద మాత్రమే ఆగేలాగా సంబంధిత అధికారులకు అవసరమయిన ఆదేశాలను ఇచ్చినట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్. ఎ. సరిరాం ఒక ప్రకటనలో తెలియజేశారు. తద్వారా, ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు మరింత వేగంగా చేరుకోవచ్చని తెలియజేస్తూ, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా, మే 17 (నేషనలిస్ట్ వాయిస్)**

జనగామ జిల్లా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తేమ శాతం, తూకం విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ సంచులు, తాగునీరు, నీడ, తార్పాలిన్లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ లో టీడీపీ పార్టీ అభివృద్ధి కి సహకరించండి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 17**



తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం లో తెలుగు దేశం పార్టీ చేరడం వలన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు కృషిచేస్తుంది. ఉమ్మడి రాష్ట్రం లో చంద్రబాబు తెచ్చిన అనేక ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి జరిగి, ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగినా, గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ లో నీటి పారుదల ప్రాజెక్టుల తో పాటు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం లో ఇప్పటి కాంగ్రెస్, అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. తెలుగు దేశం పార్టీ కేంద్ర ప్రభుత్వం లో వాటాదారు కనుక తెలంగాణ లో ఇక అభివృద్ధి జరిగే విధముగా ప్రతి తెలుగు దేశం కార్యకర్త కృషి చేయాలని, అలాగే మేధావులను, కవులు, కళాకారులను, సామాజిక అభివృద్ధి కాముకులను మరియు గతం లో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పార్టీ వదిలి వెళ్ళిన వారు తిరిగి తెలుగుదేశం పార్టీ లో చేరాలని కోరుతున్నాము.

# సహకార సంఘాల్లో నామినేటెడ్ పోస్టుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి కోడూరు సమ్మయ్య

**శంకరపట్నం మే 17, (నేషనలిస్ట్ వాయిస్)**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ మహాసేన తెలంగాణ స్టేట్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు సమ్మయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్, డైరెక్టర్ పదవులను గతంలో రైతులే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం అమలులో ఉండేదని తెలిపారు. రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ సాగిన ఆ విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి నామినేటెడ్ పోస్టుల విధానానికి శ్రీకారం చుట్టడం పూర్తిగా రైతు వ్యతిరేక చర్య అని తీవ్రంగా విమర్శించారు. సహకార సంఘాలు రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకంగా పనిచేస్తాయని, అలాంటి సంస్థల్లో రైతుల ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండటం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ద్వారా ప్రతినిధులను ఎన్నుకోవడం వల్ల రైతుల సమస్యలు, అవసరాలు నేరుగా పాలక మండళ్ల దృష్టికి వెళ్లే అవకాశముంటుందని చెప్పారు. అయితే నామినేటెడ్ పోస్టుల విధానం అమలులోకి వస్తే అధికార పార్టీలకు అనుకూలంగా వ్యక్తులను నియమించే పరిస్థితి ఏర్పడి, రైతుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఈ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. నామినేటెడ్ విధానం వల్ల సహకార సంఘాల్లో పారదర్శకత తగ్గిపోవడంతో పాటు అవినీతి, రాజకీయ జోక్యం పెరిగే అవకాశం ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం వారి ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, పాత ఎన్నికల విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఏర్గట్లలో అగ్నిప్రమాదం ఇల్లు పూర్తిగా దగ్ధం

**ఏర్గట్ల మే 17 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఏర్గట్ల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. కాలనీకి చెందిన బోడ భూమయ్య అనే వ్యక్తి ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే ఇల్లంతా మంటలు వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. స్థానిక గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు.?అనంతరం సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. అయితే, అప్పటికే ఇంట్లోని చెక్క తలుపులు, కిటికీలు, టేబుల్స్, టీవీ, ఫ్రిజ్‌తో పాటు గృహోపకరణాలన్నీ పూర్తిగా బూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో భారీగానే ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

## కారణాలు తెలియాల్సి ఉంది: తహసీల్దార్ మల్లయ్య

అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని తహసీల్దార్ మల్లయ్య పేర్కొన్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి, నష్ట తీవ్రతపై పూర్తి నివేదికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





# నేటి నుంచి జనాభా లెక్కల సర్వే...

## గ్రామాల్లో ఇండ్ల స్థితిగతులపై ఆరా సహకరించాలని అధికారుల విజ్ఞప్తి

**ఏర్గట్ల, మే 17, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఏర్గట్ల : మండల వ్యాప్తంగా 'జనాభా లెక్కల సేకరణ – 2026' సర్వే కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా మొదటి విడతగా గ్రామాల్లోని గృహాల స్థితిగతులు, ప్రజల సామాజిక, ఆర్థిక జీవన ప్రమాణాలపై ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నారు. నివాస గృహాలు భవనాలా, పెంకుటిళ్లా, గుడిసెలా అనే వివరాలతో పాటు ఒకే ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయనే అంశాలను నమోదు చేస్తున్నారు. అలాగే వంటకు గ్యాస్ వాడుతున్నారా, కట్టెలు ఉపయోగిస్తున్నారా, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉందనే మౌలిక వసతులపై ఆరా తీస్తున్నారు.?సర్వే నిమిత్తం ఇండ్ల వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లు, ఉపాధ్యాయులకు ప్రజలు ఎలాంటి భయాందోళనలు, అనుమానాలు లేకుండా సరైన వివరాలు అందించి సహకరించాలని అధికారులు కోరారు. గ్రామాల్లోని సర్పంచులు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించి సర్వే విజయవంతానికి కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల జీవన విధానాన్ని తెలుసుకుని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వ పథకాల ప్రణాళికలు రూపకల్పన చేసేందుకు ఈ సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.



# ఏర్గట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా : శివనోళ్ల శివకుమార్

**ఏర్గట్ల మే 17 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఏర్గట్ల: ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శివనోళ్ల శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రికి, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుపోతూ మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. శివకుమార్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



# మల్కాపూర్‌లో 401వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణ

**తూప్రాన్, మే,17. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 401వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం రెండవ వార్డులో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అలాగే సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తుల ఐక్యతకు ముగ్ధులైన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో గ్రామాన్ని సందర్శించి అభివృద్ధికి భారీగా నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు. అదే ఐకమత్యంతో గ్రామాభివృద్ధి కోసం ముందుకు సాగుతూ, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిని ఆకర్షించే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, వేణుగోపాల్, సరిత పరమేష్ గౌడ్, రేఖ నాగరాజు గౌడ్, కృష్ణ ముదిరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, నాయకులు చంద్రం, కొండల్ రెడ్డి, సత్యం, రాజు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరికలు

**చేగుంట మే 17( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండలం చిటోజిపల్లి పంచాయతీకి చెందిన పలువురు వార్డు సభ్యులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు, చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు



# మైనారిటీ యువతకు డిజిటల్ నైపుణ్యాల శిక్షణ...

## ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సులకు పరీక్ష నిర్వహణ.

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 2000 మందికి కంప్యూటర్ శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు అకాడమీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లపల్లిలోని ప్రభుత్వ కళాశాలలో అర్హత పరీక్ష నిర్వహించగా, నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాలకు తగిన నైపుణ్యాలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత మళ్లీ ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కంప్యూటర్ విద్య ప్రస్తుతం ప్రతి రంగంలో అవసరమైందని, ఈ శిక్షణ ద్వారా యువత భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు.



# కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించాం రాంచందర్ గౌడ్

**వెల్గటూర్ మే17 (నేషనలిస్ట్ వాయిస్)**

నెలరోజులుగా వడ్ల సెంటర్‌లో రైతులు గోస మీకు కానుబాదుతాలేదా ఒక క్వింతలుకు 8 కిలోలు కట్ చేయడం కరెక్ట్ కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు చెప్పరు ఇన్ని కిలోలు కట్ చేయదం న్యాయమా మీకు మంచిర్యాల్ జిల్లాలో రైతులు చనిపోయిన ఇప్పటి వరకు స్పందించలేదు కనిసం మీ నియోజకవర్గంలో రైతుల అవస్థలు కనిపించడంలేదు మరి మీరు ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో రెండు కిలోలు కట్ చేస్తేనే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మిల్లర్లతో కుమ్మక్కయ్యారని అన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 17 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూరు మండలాలలోని ఏఎంవి గోదాములు, జైపూర్ మండలం రామారావుపేట లోని సుముఖ గోదామును అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకు తరలించడం జరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం దిగుమతిని త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం శంకర్ పూర్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల తహశీల్దార్ రాఘవేంద్ర, సిఐ లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ, రైతులు తేమ శాతం చూసుకొని, తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించి తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, మే 17 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదివారం గజ్వేల్ లోని తన నివాసంలో తూప్రాన్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన శ్రీమతి యంజాల కీర్తన విట్టల్ రెడ్డి, వైస్ చైర్మన్ మామిండ్ల కృష్ణ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా పాలకవర్గం పనిచేయాలని కోరారు. దీనికి స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ యంజాల కీర్తన విట్టల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పాలకవర్గం ఎల్లవేళలా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే తమ పాలకవర్గం తరఫున మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తూప్రాన్ కాంగ్రెస్‌లో అసంతృప్తి స్వరాలు

## అసలు కార్యకర్తలను పక్కన పెడుతున్నారని ఆవేదన

**తూప్రాన్, మే 17, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకాలంలో జెండాను మోసిన అసలు సిసలైన పార్టీ సైనికులు, కార్యకర్తలను పక్కన పెట్టి, పదిరోజులకు ఒకసారి పార్టీలు మారే నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా శ్రమించి, కష్టసమయంలో భుజాలు కాయలు కాసేలా పనిచేసిన నిజమైన కార్యకర్తలను గుర్తించకుండా, ఇటీవల పార్టీలోకి వచ్చిన నాయకులతో కొందరు బడా లీడర్లు రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి ధోరణి కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని హెచ్చరించారు. అసలు కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో దాని ప్రభావం నాయకులపై కూడా పడుతుందని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 17 (నేషనలిస్ట్ వాయిస్):**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, నమ్నూర్, దొనబండ, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వా హకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజలతో మాట్లాడి ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలు, అందిస్తున్న వైద్యసేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 17 (నేషనలిస్ట్ వాయిస్):**

విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యా లయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలు - విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పైతరగతులలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించ వచ్చునని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ విజయమే అంతిమం అనుకోకూడదని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తూ ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25 లో 96.54 శాతం, 2025-26 లో 97.20 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠ శాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుం టున్నారని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో సాధ్యమైందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1 లక్ష 27 వేలు ఉండగా, 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 5000 పెరిగి 1 లక్ష 32 వేలుగా నమోదు అయిందని, తద్వారా 3.75 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయ నడానికి విద్యార్థుల సంఖ్య, ఉత్తమ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) కార్యక్రమంలో విశేషంగా సేవలు అందించిన వాలంటీర్లకు, రాష్ట్రస్థాయిలో కళా వైభవం, హస్త కళలలో జిల్లా నుండి పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ సాధించారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల విభాగంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మెండు అమూల్య (992) ఎంపిసి, తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల, కొమ్మల స్వతంత్ర (992) ఎంపిసి, తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట, నక్క ఊర్వశి (991) బైపిసి, కేజీబీవీ మంచిర్యాల, అలిపి రెడ్డి వైశాలి (966), తెలంగాణ మోడల్ స్కూల్-మంచిర్యాల, పాల్వ స్రవంతి (986), కేజీబీవీ - తాండూర్, ఎంపిహెచ్ డబ్ల్యు విభాగం సాధించారని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని, 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్నాద్ - అండర్ 17-వాలీబాల్ లో జాతీయస్థాయి, గాలి పెల్లి అను, 9వ తరగతి, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రి, అండర్ 17 ఫుట్ బాల్ జాతీయ స్థాయి, కారు విష్ణు 8వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బెల్లంపల్లి, అండర్ 14 సాఫ్ట్ బాల్, జాతీయ స్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు. హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు పొందిన బండ శాంకరి, స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యంపల్లి, కాసిపేట మండలం, సుంకరి లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్, ఎంపి, యుపియస్ రడగంబాల బస్తి, బెల్లంపల్లి మండలం, బొలిశెట్టి బుచ్చన్న, ఎస్ జి టి, ఎంపీపీఎస్ గుడి రేవు, దండేపల్లి మండలం, ఏ వెంకటరాజమ్మ, ఎస్జీటీ ఎంపీపీఎస్, విద్యానగర్, మందమర్రి మండలం లను జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ముత్యబోయిన భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కె విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచెర్ల రాజ్ కుమార్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

## -మేయర్ మూడు గణేష్-విద్యా వారోత్సవాలు విజయవంతం

భద్రాద్రి కొత్తగూడెం,మే17(నేషనలిస్ట్ వాయిస్):

విద్యార్థులు చదువుల్లో రాణించాలని కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ అన్నారు. వారం రోజులపాటు కొనసాగిన విద్యా వారోత్సవాలు ఆదివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో నిర్వహించిన విద్యా విజయోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికితీస్తూ  ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపే లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి జిల్లా విద్యాశాఖను ముందంజలో ఉంచడానికి నిరంతరం శ్రమ పడుతున్నామని దీనికి మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు తగు సహకారాన్ని అందిస్తున్నారని అభినందనలు తెలిపారు. దీనిలో భాగంగా తల్లిదండ్రులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను నాణ్యమైన విద్యను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా పదవ తరగతిలో జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన మద్దాల ప్రవీణ్, మేక మన్విత, సిహెచ్.రేణుక లక్ష్మీమణిలకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో జిల్లా స్థాయి మొదటి మూడు స్థానాలు సాధించిన సంజన, ఆర్.సంజన, బి.నీలిమలతో పాటు క్రీడలలో ప్రతిభ కనపరిచిన ఏ.యశ్వంత్, వంగూరి వినయ్ వర్మ, మహమ్మద్ ఆసిఫ్ లను ఒక్కొక్కరిని పదివేల రూపాయల నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.శంభు ప్రసాద్, జిల్లా ప్రభుత్వ పరీక్షల కార్యదర్శి ఎస్.మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ జే.అన్నామని, క్రీడల కార్యదర్శి వీ.నరేష్ కుమార్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాత్రికేయుడు రవీందర్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 17 (నేషనలిస్ట్ వాయిస్):

జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన మట్టె రవీందర్ రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డుకు ఎంపికయ్యారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ లిటరెసీ ఎక్స్ లెన్స్ అవార్డు-2026కు రవీందర్ ను ఎంపిక చేశారు. కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డుతో పాటు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దుగ్గెలి నాగేంద్ర ముఖ్య అతిథిగా, కేవీఎస్ విద్యా సంస్థల అధినేత కేవీఎస్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరవగా, నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఏపీ, తెలంగాణా రెండు రాష్ట్రాల నుండి రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డులకు 70 మంది దరఖాస్తు చేసుకోగా, 13 మంది ఎంపిక అయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష సేవకులు జేఎస్ఆర్కే శర్మ, మురారీ శంకరప్ప, రాయపాటి నాగలక్ష్మి, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ రాహుల్, డాక్టర్ రమేష్, హరిక్రిష్ణ, అవార్డు గ్రహీతలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు సూత్రాలు ప్రజలకేనా ప్రధాన మంత్రికి వర్తించవా..?

## -పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై ప్రభావం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు-ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

భద్రాద్రి కొత్తగూడెం, మే17(నేషనలిస్ట్ వాయిస్):

ప్రధానమంత్రి మోడీది స్వదేశీ నినాదం విదేశీ వ్యామోహం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఆటో కి తాడు కట్టి లాగుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ తాను వేసుకునే కోర్టు తాగే నీళు చేతులు పెట్టుకునే వాచి విదేశీ వాడుతూ ప్రజలకు మాత్రం స్వదేశీ నినాదం ఇస్తున్నారని మోడీ స్వదేశీ నినాదం పొదుపు సూత్రాలు సామాన్య ప్రజలకేనా ఆయనకు వర్తించవా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి చెబుతున్న పొదుపుమంత్రంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు. ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపుమంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష? వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌కు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు మాత్రం ధరల భారాలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకు ముందు పొదుపు చర్యలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. యూరియాను మానేయండి విదేశీ ప్రయాణాలు ఆపండి బంగారం కొనకండి ఆఫీసులకు వెళ్లకుండా వర్క్‌ఫ్రమ్ హోం చేయండి అనటం సరిగాదనీ అవన్నీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఏం కావాలని ప్రశ్నించారు. ఉత్పత్తి దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. యుద్ధం చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు నందిపాటి రమేష్ నాగకృష్ణ సతీష్ బాలకృష్ణ రాములు సలీం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్తంగా మే 20న మెడికల్ షాపుల బంద్

## తూప్రాన్--మనోహరాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు

తూప్రాన్, మే 17. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

దేశవ్యాప్తంగా ఈనెల మే 20వ తేదీ బుధవారం నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు సంబంధించి తూప్రాన్ మరియు మనోహరాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు స్థానిక అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీ గంగరాజు గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ చేపట్టనున్న విషయాన్ని వివరించారు. అనంతరం సంబంధిత మెమోరాండంను అందజేశారు. అలాగే తూప్రాన్ మరియు మనోహరాబాద్ ఎంఆర్ఓ కార్యాలయ పరిధిలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు కలిసి గౌరవ ఆర్డీవో గారిని కలిసి మరో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం మెడికల్ షాపులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా ఆన్లైన్ ఫార్మసీల పెరుగుతున్న ప్రభావం వల్ల స్థానిక మెడికల్ షాపులకు తీవ్ర నష్టం జరుగుతోందని, కార్పొరేట్ సంస్థలు అధిక డిస్కౌంట్లతో వ్యాపారం చేయడం చిన్న వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా స్పూరియస్ (నకిలీ) మందుల సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో నిజాయితీగా వ్యాపారం చేస్తున్న కెమిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, చిన్న మరియు మధ్యతరహా మెడికల్ షాపులను రక్షించే విధంగా విధానాలు అమలు చేయాలని అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మరియు మనోహరాబాద్ ప్రాంతాలకు చెందిన కెమిస్టులు, డ్రగ్గిస్టులు, అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను వెల్లడించాలి

## సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య

భద్రాద్రి కొత్తగూడెం, మే17(నేషనలిస్ట్ వాయిస్):

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలని సింగరేణి సంస్థకు జెన్కో నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వెంటనే వసూలు చేసి సంస్థకు నూతన ప్రాజెక్టులను తీసుకొచ్చి సంస్థ మనుగడను కాపాడాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు.
ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని సింగరేణి కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై ఇటీవల డైరెక్టర్(పా)తో జరిగిన చర్చల వివరాలను నాయకులకు వెల్లడిం చారు. సింగరేణి గనుల్లో ఉత్పత్తి టార్గెట్ కోసం కార్మికుల పై ఒత్తిడికి జీవోల జారీనీ మానుకోవాలని కనీస సౌకర్యాలు కొత్త యంత్రాలు లేకుండా ఉత్పత్తిపై ఒత్తిడికి మల్టీ డిసిప్లినరీ కమిటీలు సరైన పద్ధతి కాదన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించకుండా యాజమాన్యం మభ్య పెడుతుందని మండిపడ్డారు. అదేవిధంగా మెడికల్ బోర్డ్ పై చర్చల్లో యాజమాన్యం ఒప్పుకున్న విధంగా పాత పద్ధతిలో మెడికల్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. పాత గనులు మూత బడుతున్నాయని ఓబీలను సింగరేణి టేక్ ఓవర్ చేసుకొని సంస్థ మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో సింగరేణి ప్రాజెక్ట్ లపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని యాజమాన్యాన్ని కోరారు. అధికార పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి తప్పుడు ప్రచారాలతో కార్మికులను మభ్యపెడుతున్నారని అదే విధంగా కేంద్రం నూతన లేబర్ కోడ్ లను సింగరేణిలో వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మల్టీ డిపార్ట్మెంట్ మీటింగ్ లో పనిగంటలు పెంపు చేసి కార్మికుల మీద పని భారం మోపడం కాదన్నారు. ముందు మ్యాన్ పవర్ పెంచి పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను సమకూర్చాలని అన్నారు. ఐ ఎన్ టీ యు సి నాయకులు కాంగ్రెస్ మంత్రుల వద్ద ఫోటోలకు పోజులు ఇస్తూ ఉత్తిమాటలు చెప్తూ మభ్యపెట్టుడు సరైంది కాదన్నారు. అధికార పార్టీగా ఉన్న మీరు సింగరేణికి  జెన్కోల నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వసూలు చేయాలని సవాల్ విసిరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తూ సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తుందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చేగుంట మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ,

చేగుంట మే 17 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )

చేగుంట మండలం  ఇబ్రహీంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబమైన ముప్పిడి మంగమ్మ మనవడు రవీందర్ మరణించిన విషయం తెలుసుకొని చేగుంట ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మమ్మద్ రఫీ,ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయలు మరణించిన వ్యక్తి కుటుంబానికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్ నీలా సత్తయ్య కొమ్ము ఎల్లం నీల బిక్షపతి, ముప్పిడి మల్లయ్య,ముప్పిడి బిక్షపతి,ముప్పిడి రాజు,ముప్పిడి హర్షవర్ధన్, ముప్పిడి బాల్రాజ్,ముప్పిడి నరసయ్య,తదితరులు పాల్గొన్నారు

# జిల్లా టాపర్‌గా నిలిచిన కిష్టాపూర్ విద్యార్థిని ఫార్హీన్‌కు ఘన సన్మానం

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 17

దోమ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టాపూర్‌కు చెందిన విద్యార్థిని ఫార్హీన్ పదవ తరగతి ఫలితాలలో జిల్లా టాపర్‌గా నిలిచి మండలానికి గర్వకారణంగా నిలిచింది. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారిణి ఫార్హీన్‌కు రూ.10,000/- నగదు చెక్కుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. విద్యార్థిని సాధించిన ఈ ప్రతిభ పాఠశాల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. అలాగే కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్యనాయక్ ని, ఉపాధ్యాయ బృందాన్ని మరియు విద్యార్థిని మండల విద్యాధికారి వెంకట్  ప్రత్యేకంగా అభినందించారు. ఫార్హీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.







# ధోనీ వచ్చేస్తున్నాడు.. సన్‌రైజర్స్ మ్యాచ్‌తో ఎంట్రీ?

ఈ సీజన్‌లో తొలిసారి బరిలోకి దిగనున్న ఎంఎస్ ధోనీ! సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ధోనీ ఆడే అవకాశం ఉందన్న అశ్విన్‌గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లకు దూరమైన ధోనీ ఎంఎస్ పునరాగమనంపై చెన్నై మేనేజ్‌మెంట్‌ను తప్పుబట్టలేమన్న అశ్విన్‌ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే చెన్నైకి ఈ మ్యాచ్ గెలవడం అత్యంత కీలకం ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న క్షణం రానే వస్తోందా? గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ ఎట్టకేలకు తన పునరాగమనానికి సిద్ధమవుతున్నాడా?.. ఈ ప్రశ్నలకు అవుననే సంకేతాలు ఇచ్చాడు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ధోనీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ సీజన్ ప్రారంభానికి ముందు ప్రీ-సీజన్ ట్రైనింగ్‌లో పిక్క గాయంతో బాధపడిన 44 ఏళ్ల ధోనీ ఇప్పటివరకు జరిగిన 12 మ్యాచ్‌లకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవలే లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ వస్తాడని భావించినా, చివరి నిమిషంలో ఆయన చెన్నైలోనే ఉండిపోయాడు. ఆ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓటమి పాలవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే, తాజాగా తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. ధోనీ పునరాగమనంపై ఆశలు రేకెత్తించాడు. "ఇప్పటికీ నాణ్యమైన పేస్ హిట్టర్ గురించి మాట్లాడితే అది ధోనీనే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో అతడు ఆడేందుకు మంచి అవకాశం ఉందని నాకనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూద్దాం" అని అశ్విన్ పేర్కొన్నాడు. గడిచిన రెండు, మూడు మ్యాచ్‌ల నుంచే ధోనీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని తాను విన్నట్లు కూడా ఆయన తెలిపాడు. ధోనీ గైర్హాజరీలో జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలను అశ్విన్ తోసిపుచ్చాడు. "గాయాల విషయంలో కెప్టెన్ లేదా కోచ్‌ను నిందించలేం. ఇది పూర్తిగా ఫిజియోథెరపీ, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన విషయం" అని ఆయన వివరించారు. ధోనీ లేని లోటు చెన్నై బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అతడి స్థానంలో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ వ్యవహరిస్తున్నప్పటికీ, డెత్ ఓవర్లలో ఫినిషర్‌గా ధోనీ అనుభవం జట్టుకు ఎంతో అవసరం. లక్నోతో ఓటమితో చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 12 పాయింట్లు, +0.027 నెట్ రన్ రేట్‌తో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం చెన్నైకి తప్పనిసరి. ఈ నేపథ్యంలో, చెపాక్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్‌లో 'తలా' ధోనీ అడుగుపెడతాడో లేదో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# వెంకటేష్ అయ్యర్ ఫైర్, కోహ్లీ ఫిఫ్టీ... ఆర్సీబీ భారీ స్కోరు... పంజాబ్ కు పెను సవాల్!



ఆర్సీబీ స్కోరు 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 రన్స్ పంజాబ్ కింగ్స్ ముందు భారీ లక్ష్యం అజేయంగా 73 పరుగులు చేసిన వెంకటేష్ అయ్యర్ విరాట్ కోహ్లీ కీలక హాఫ్ సెంచరీ ఆకట్టుకున్న హర్‌ప్రీత్ బ్రార్ బౌలింగ్ మిగిలిన పంజాబ్ బౌలర్లు తేలిపోయారు ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెంకటేశ్ అయ్యర్ (73 నాటౌట్), విరాట్ కోహ్లీ (58) అద్భుత హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఆ జట్టు బౌలర్ల ప్రణాళికలను ఆర్సీబీ బ్యాటర్లు పూర్తిగా చిత్తుచేశారు. ఓపెనర్ జాకబ్ బెతెల్ (11) త్వరగానే ఔటైనా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగిస్తూ 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58 పరుగులు చేశాడు. మరోవైపు దేవదత్ పడిక్కల్ (45), కేవలం 25 బంతుల్లోనే మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ, పడిక్కల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన వెంకటేష్ అయ్యర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివర్లో టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా తన వంతుగా మెరుపులు మెరిపించడంతో ఆర్సీబీ స్కోరు 220 మార్కును దాటింది. అర్ధ సెంచరీ పూర్తయ్యాక వెంకటేష్ అయ్యర్.. దళపతి విజయ్ (ప్రస్తుతం తమిళనాడు సీఎం) తరహాలో రెండు చేతులు క్రాస్ చేస్తూ సెలబ్రేట్ చేసుకోవడం విశేషం. పంజాబ్ బౌలర్లలో ఒక్క హర్‌ప్రీత్ బ్రార్ మాత్రమే ఆకట్టుకున్నాడు. అతను 4 ఓవర్లలో 35 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ చెరో వికెట్ తీసినప్పటికీ, పరుగులను నియంత్రించడంలో విఫలమయ్యారు. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి పంజాబ్ బ్యాటర్లు అసాధారణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ లో గెలుపు పంజాబ్ కు చాలా అవసరం. ప్లే ఆఫ్ సమీకరణాలు అత్యంత సంక్లిష్టంగా మారిన తరుణంలో ఇక ప్రతి మ్యాచ్ లోనూ గెలుపు తప్పనిసరి. నేటి మ్యాచ్ లో ఆర్సీబీ గనుక గెలిస్తే, ఆ జట్టు ప్లే ఆఫ్ దశలోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

# అఫ్గాన్ స్టార్ ప్లేయర్ రహ్మత్ షా చనిపోయాడా?




రహ్మత్ తల్లి మరణంతో ఇంట్లో విషాదంకరీమ్ జనత్ పెట్టిన పోస్ట్ వైరల్ఇన్‌స్టా తప్పు అనువాదం వల్ల గందరగోళంసురక్షితంగా ఉన్న రహ్మత్అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ రహ్మత్ షా చనిపోయినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. 32 ఏళ్ల రహ్మత్ షా మరణించాడంటూ 'ఎక్స్' వేదికగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆయన పూర్తిగా క్షేమంగా ఉన్నట్లు తేలింది. అఫ్గాన్ ఆల్‌రౌండర్ కరీమ్ జనత్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ వల్ల ఈ గందరగోళం మొదలైంది. రహ్మత్ షా తల్లి మరణించడంతో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కరీమ్ జనత్ పష్తో భాషలో పోస్ట్ పెట్టారు. ఆ పోస్టుకు రహ్మత్ షా ఫొటోను జత చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న ఆటోమేటిక్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్ ఆ పష్తో సందేశాన్ని ఇంగ్లీషులోకి తప్పుగా అనువదించింది. రహ్మత్ షా తల్లి చనిపోయారనే విషయాన్ని మార్చేసి, రహ్మత్ షానే చనిపోయాడంటూ తప్పుడు అర్థం వచ్చేలా చూపించింది. దీంతో అభిమానులు కంగారుపడి ఆ వార్తను వైరల్ చేశారు. రహ్మత్ షా గత ఏడాది అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అఫ్గానిస్థాన్ తరఫున చివరిసారిగా ఆడాడు. ఆ సిరీస్‌లో గాయం కారణంగా అతడు చివరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతానికి ఆరోగ్యంగానే ఉన్నాడు. కేవలం ఇన్‌స్టాగ్రామ్ యాప్ చేసిన తప్పు అనువాదం వల్లే ఈ ఫేక్ న్యూస్ ప్రచారంలోకి వచ్చింది.

# పంజాబ్‌తో పోరు... కెప్టెన్ పటీదార్ లేకుండానే బరిలోకి ఆర్సీబీ

పంజాబ్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆర్సీబీతొలుత బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ఆర్సీబీ రెగ్యులర్ కెప్టెన్ రజత్ పటీదార్‌కు విశ్రాంతిపటీదార్ స్థానంలో జట్టుకు జితేష్ శర్మ సారథ్యంఈ మ్యాచ్ గెలిస్తే ఆర్సీబీ ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయంఐపీఎల్ లో ఈ మధ్యాహ్నం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), పంజాబ్ కింగ్స్ మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్‌లో పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం ఈ పోరుకు వేదికైంది. ఈ మ్యాచ్‌కు ఆర్సీబీ రెగ్యులర్ కెప్టెన్ రజత్ పటీదార్ దూరమవగా, అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. టాస్ గెలిచిన అనంతరం పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "మేం బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. కెప్టెన్‌గా ఇది నా 100వ గేమ్ అని తెలియదు, కానీ ఈ మ్యాచ్ గెలిస్తే గొప్పగా ఉంటుంది" అని అన్నాడు. జట్టులోకి హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్ తిరిగి వచ్చారని తెలిపాడు. మరోవైపు, టాస్ ఓడిన ఆర్సీబీ తాత్కాలిక కెప్టెన్ జితేష్ శర్మ మాట్లాడుతూ, "మేం కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. ఈ టోర్నమెంట్‌లో మా జట్టు ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాను. ఈ ఒక్క గెలుపు మా ప్లేఆఫ్స్ స్థానాన్ని ఖరారు చేస్తుంది, కాబట్టి ఇది మాకు చాలా ముఖ్యమైన గేమ్" అని పేర్కొన్నాడు. ఆర్సీబీలో పటీదార్ స్థానంలో సుయాష్ శర్మ, జాకబ్ డఫీ స్థానంలో రొమారియో షెఫర్డ్ జట్టులోకి వచ్చినట్లు వెల్లడించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో పటిష్ఠంగా ఉంది. మరోవైపు, పంజాబ్ వరుసగా ఐదు ఓటములతో ప్లేఆఫ్స్ అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే పంజాబ్‌కు ఈ మ్యాచ్‌లో గెలుపు తప్పనిసరి.





# అలెన్, రఘువంశీ విధ్వంసం.. గుజరాత్ జోరుకు కేకేఆర్ బ్రేక్

గుజరాత్ టైటాన్స్‌పై 29 పరుగులతో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయంకేకేఆర్ బ్యాటర్లు ఫిన్ అలెన్, రఘువంశీ, కామెరాన్ గ్రీన్ మెరుపులుశుభ్‌మన్ గిల్ 85 పరుగులతో రాణించినా గుజరాత్‌కు తప్పని ఓటమిగుజరాత్ వరుస ఐదు విజయాలకు బ్రేక్ వేసి ప్లేఆఫ్ ఆశలను నిలుపుకున్న కేకేఆర్చెత్త ఫీల్డింగ్ కారణంగానే ఓడిపోయామని అంగీకరించిన గుజరాత్ కెప్టెన్ గిల్గుజరాత్ టైటాన్స్ వరుస విజయాలకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బ్రేకులు వేసింది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో 29 పరుగుల తేడాతో గుజరాత్‌పై అద్భుత విజయం సాధించింది. ఈ విజయంతో కేకేఆర్ తమ ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, గుజరాత్ ఐదు మ్యాచ్‌ల అజేయ యాత్రకు తెరపడింది. తొలుత ఫిన్ అలెన్ (93), అంగ్‌క్రిష్ రఘువంశీ (82 నాటౌట్), కామెరాన్ గ్రీన్ (52 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో కేకేఆర్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (85) వీరోచిత పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ గట్టిగానే పోరాడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లతో 85 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. జోస్ బట్లర్ (35 బంతుల్లో 57) కూడా అర్ధ శతకంతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నంత సేపు గుజరాత్ విజయం దిశగా సాగింది. అయితే, కీలక సమయంలో వీరిద్దరినీ పెవిలియన్‌కు పంపి సునీల్ నరైన్ (2/29) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చివర్లో గాయం నుంచి కోలుకొని మళ్ళీ బరిలోకి దిగిన సాయి సుదర్శన్ (28 బంతుల్లో 53 నాటౌట్) పోరాడినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్లకు 218 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్‌కు ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో 93 పరుగులు చేసి గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. గుజరాత్ ఫీల్డర్లు అతనికి రెండుసార్లు లైఫ్ ఇవ్వడం కూడా కేకేఆర్‌కు కలిసొచ్చింది. అలెన్ నిష్క్రమణ తర్వాత, అంగ్‌క్రిష్ రఘువంశీ (44 బంతుల్లో 82 నాటౌట్) తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. కామెరాన్ గ్రీన్ (28 బంతుల్లో 52 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌తో కేకేఆర్ స్కోరును 247 పరుగులకు చేర్చాడు. ఫీల్డింగే ఓటమికి కారణం: శుభ్‌మన్ గిల్ఓటమి అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. ఫీల్డింగ్ వైఫల్యాలే తమ ఓటమికి ప్రధాన కారణమని అంగీకరించాడు. "ఈ పిచ్‌పై 200-210 పరుగులు కాపాడదగిన స్కోరే. కానీ మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. మూడు సులువైన క్యాచ్‌లు జారవిడిచిన తర్వాత గెలవడానికి అర్హత లేదు. ఇప్పుడు ఇలాంటి మ్యాచ్ జరగడమే మంచిది. క్వాలిఫయర్స్‌లో ఇలా జరిగివుంటే పరిస్థితి మరోలా ఉండేది" అని గిల్ వ్యాఖ్యానించాడు. కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే తమ బ్యాటర్ల ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. "అలెన్, అంగ్‌క్రిష్, గ్రీన్ అద్భుతంగా ఆడారు. వారి ఇంటెంట్ అమోఘం. నాణ్యమైన బౌలింగ్ ఎటాక్‌పై ఆధిపత్యం చెలాయించడం గొప్ప విషయం" అని అన్నాడు. తన 200వ ఐపీఎల్ మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన సునీల్ నరైన్, కఠోర శ్రమ వల్లే ఇది సాధ్యమైందని తెలిపాడు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656